విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 08, నవంబర్ 2022

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల : డోన్ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తూ మరణించిన రిటైర్మెంట్ అయిన కుటుంబాల నుండి వారి కుటుంబాలు ఉపాధి కోల్పోకుండా విధుల్లోకి తీసుకొని తిరిగి తొలగించడం అన్యాయమని వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, డోన్ ఏఐటీయుసి నియోజకవర్గం అధ్యక్షులు ఎం పుల్లయ్య ఉపాధి కోల్పోయిన ఎనిమిది మంది కార్మికులు తమ గోడును నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ కు విన్నవించారు. నంద్యాల జిల్లా డోన్ మున్సిపాలిటీలో గత అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లు కొంతమంది విధులు నిర్వహిస్తున్న సందర్భంలోనే మృతి చెందారని, మరి కొంతమంది పదవి విరమణ చేశారని, వీరిరువురి కుటుంబాల నుండి వారి కొడుకులు, భార్యలు ఉపాధి కోల్పోయినటువంటి కుటుంబాల నుండి డోన్ మున్సిపాలిటీ 2002 ఫిబ్రవరి నెలలో విధుల్లోకి తీసుకున్నారని, ఫిబ్రవరి నుండి ఆగస్టు నెల వరకు ఆరు నెలలు పని చేయించుకుని వేతనాలు కూడా ఇవ్వకుండా మిమ్మల్ని తొలగిస్తున్నామని మున్సిపల్ అధికారులు బలవంతంగా విధుల నుండి తొలగించారని, చాలాసార్లు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా మున్సిపాలిటీలో కౌన్సిల్ తీర్మానం చేసి ఇవ్వండి నేను రాష్ట్ర అధికారులతో మాట్లాడి విధుల్లోకి తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. కానీ తొలగించి నాలుగు నెలలు గడుస్తున్నా పట్టించుకోలేదని చివరికి ఆరు నెలలు పనిచేసిన వేతనాలు కూడా ఇవ్వనందున తమ కుటుంబాలు గడవక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, ఇప్పటికైనా ఆర్థిక మంత్రి బుగ్గన, డోన్ మున్సిపల్ అధికారులు రాష్ట్ర స్థాయి అధికారులు వెంటనే కార్మికులను విధుల్లోకి తీసుకొని ఆరు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించి న్యాయం చేయాలని లేని పక్షంలో ఏఐటీయూసీ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మధు, మంగమ్మ, గౌసియా, బాల తిమ్మయ్య, హరి, శివ, దుర్గ ప్రసాద్, చక్రధర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - డోన్ : హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు, పెండింగ్‌లో ఉన్నటువంటి మెస్ ఛార్జీలను, కాస్మో టిక్ ఛార్జీలను విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డోన్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఏవో మధుసూదన్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్లో చదివే విద్యార్థులకు గత ఐదు నెలల నుంచి కాస్మోటిక్ ఛార్జీలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. కావున తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ ఛార్జీలను పెంచి 2018మెనూ రద్దుచేసి నూతన మెనూను ప్రకటించి విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని వారు తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు త్రాగునీటి, మరుగుదొడ్ల సమస్య పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. హాస్టల్ ఓపెన్ చేసి గత ఐదు నెలల నుంచి విద్యార్థులకు ప్రతి సంవత్సరం అందించే దుప్పట్లు ,పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు ఇవ్వలేకపోవడం సిగ్గుచేటని వారు మండిపడ్డారు. ఇంతవరకు అధికారులు హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో నిమ్మకు నీరెత్తిన విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అలాంటి వారి పైన కఠినమైన చర్యలు తీసుకొని విద్యార్థులకు అందరికీ పౌష్టిక ఆహారము, నాణ్యమైన విద్య అందించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులని కలుపుకొని సీఎం కార్యాలయం కూడా ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ దివాకర్,మనోజ్,మధు, జగన్, శైలజ కుమార్ తదుపరి హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

భూస్వాముల ఆక్రమించిన ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

విశాలాంధ్ర - నంద్యాల : మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో పొలిమేరకు చెందిన 4459 ఎకరాల వ్యవసాయ, ప్రభుత్వ భూములను బడా భూస్వాములు, అధికార పార్టీ నాయకుల అండదండలతో ఆక్రమించుకొని దర్జాగా అనుభవిస్తుంటే స్వాధీనం చేసుకోవాల్సిన ప్రభుత్వ అధికారులు పట్టించు కోకపోవడం దుర్మార్గమని వెంటనే ప్రభుత్వ అధికారులు ఆ భూములను గుర్తించి స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం డిఆర్ఓ మల్లికార్జునకు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగిందని సీపీఐ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబాఫకృద్దీన్, ఎ ఐ టి యుసి జిల్లా కార్యదర్శి సుంకయ్యలు పాల్గొన్నారని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఆర్. సామేలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములను బడా భూస్వాములు ఆక్రమించుకొని పేదలకు దక్కకుండా వారి స్వలాభాల కోసం ఆక్రమించుకొని అనుభవిస్తుంటే జిల్లా ప్రభుత్వ యంత్రాంగానికి నిమ్మకు నీరేత్తినట్టు ఉండడం విచారకరమన్నారు. మహానంది మండలంలో అటవీ బంజరు, ప్రభుత్వ భూములు అవినీతి రెవెన్యూ అధికారుల పోద్బలంతో పట్టాలు చేసుకున్నారని వాటిని గుర్తించి పేదలకు ఇవ్వాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అనేక సందర్భాల్లో స్థానిక మండల అధికారులకు విన్నవించినా చెవిటోడు ముందర శంఖం ముదిరినట్లు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ, రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను గుర్తించి సాగుకు, ఇంటి స్థలాలకు ఇవ్వాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో గుర్తించిన భూములను స్వాధీనం చేసుకొని అర్హులైన నిరుపేదలకు పంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులతో పాటు బుక్కాపురం గ్రామ ప్రజలు సుగుణమ్మ, సుభాన్, నబి రసూల్, లక్ష్మీబాయి, ఈశ్వరమ్మ, సుగుణ బాయ్ తో పాటు వందలాదిమంది ప్రజలు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధితోనే జీవన వైవిధ్యంలో మార్పులు

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : రహదారులను అభివృద్ధి పరిస్తేనే మానవుల జీవన వైవిధ్యం లో మార్పులను చూస్తామని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని హెచ్.కొట్టాల నుండి ముచ్చట్ల మల్లిఖార్జున స్వామి దేవస్థానం వరకు 300లక్షల రూపాయలతో వేసిన రోడ్డును ఆయన ప్రారంభించారు. జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి,కార్యకర్తలతో కలసి ముచ్చట్ల మల్లికార్జున స్వామి వరకు 3.5 కి.మీ పాదయాత్ర చేశారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆలయ మర్యాదలతో తీర్థ ప్రసాదాలు, పట్టు వస్త్రాలు, స్వామివారి చిత్ర పటాన్ని ఆలయ అధికారులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటరెడ్డి,తాసిల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి,ఎంపీడీ వెంకన్న,ఎంపీపీ బుగ్గన నాగభూషణ్ రెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సి. హెచ్.చల్లం రెడ్డి,మునీశ్వర్ రెడ్డి,కోడే వెంకటేశ్వర్లు, రామచంద్రుడు,కుమార్ రెడ్డి,పిట్టల జాకీర్,మురళీధర్ రెడ్డి,గ్రామ నాయకులు రమణ, హరి,లక్ష్మీ నారాయణ, పాల్గొన్నారు.

కుందూలో యువకుడు గల్లంతు?

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని పెట్నికోట గ్రామానికి చెందిన అంబటి వెంకట కొండారెడ్డి (23) ఉయ్యాలవాడ మండలం బోడెమ్మనూరు గ్రామ సమీపంలోని కుందూ నదిలో గల్లంతయినట్లు బంధువులు సోమవారం తెలిపారు. వారి వివరాలు మేరకుశివారెడ్డి, నాగ లచ్చమ్మ కుమారుడైన వెంకట కొండారెడ్డి రెండు రోజుల కిందట బోడెమ్మనూరులోని బంధువుల ఇంటికి వెళ్ళాడు.గ్రామ సమీపంలో శివాలయంలో పూజలు చేయడానికి వెళుతూ కుందులో దిగి ప్రమాదవాశాత్తు నీటి వేగానికి కొట్టుకుపోయాడు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, బంధువులుపెట్నికోట గ్రామం నుండి బోడెమ్మనూరుకి వెళ్లి కుందునదిలో గాలించిన కొండారెడ్డి ఆచూకీ లభ్యం కాలేదు.

మందకృష్ణను కలసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

విశాలాంధ్ర - నందికొట్కూరు : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగను సోమవారం నందికొట్కూరు ఎంఆర్పిఎస్ నాయకులు కొండే పోగు చిన్న సుంకన్న, కాటం బాబు, ప్రేమరాజ్ కర్నూల్‌లోని పున్నమి గెస్ట్ హౌస్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఉమ్మడి జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడాల మండలం ముచ్చుమరి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కాటం వెంకటేశ్వర్లు కుటుంబీకులను పరామర్శించేందుకు రావాలని మందకృష్ణ మాదిగను ఆహ్వానించడం జరిగింది.ఆయన త్వరలో ఆగ్రామానికి వచ్చి ఆకుటుంబీకులను అందర్నీ పరామర్శించి వెళ్తానని వారికి తెలియజేశారు. ఆయనను కలిసిన వారిలో ఎమ్మార్పీఎస్ జిల్లాఅధికార ప్రతినిధి ప్రభాకర్, వెంకటేశ్వర్, విక్రమ్, ఏసేపు పాల్గొన్నారు.

జిల్లా జూనియర్ ఖో-ఖో జట్ల ఎంపిక

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : కర్నూలు, నంద్యాల జిల్లాల జూనియర్ ఖో ఖో జట్ల ఎంపిక ఆత్మకూరు ప్రభుత్వ పాఠశాలక్రీడామైదానం నందు నిర్వహించ బడునని కర్నూలు జిల్లా ఖో -ఖో అసోసియేషన్ అధ్యక్షులు టి.శంకర్, కర్నూలు జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి .ప్రభాకర్‌లు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 8-11-2022 తేదీన ఆసక్తి కలిగిన ఖో- ఖో క్రీడాకారులందరూ పాల్గొనవచ్చన్నారు.ఈ ఎంపిక పోటీలలో పాల్గొనే క్రీడాకారులు వయస్సు, బరువు, ఎత్తు మొత్తము 250 పాయింట్లు కలిగి ఉండాలన్నారు. ఈ ఎంపిక పోటీలలో బాలురు, బాలికలు పాల్గొనవచ్చు, వయసు 18 సంవత్సరాలలోపు కలిగి ఉండవలెను 2005 వ సంవత్సరము జన్మించి ఉండాలన్నారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులకు డిసెంబర్ 9,10,11 తేదీలలో నంద్యాల జిల్లాఆత్మకూరులో నిర్వహించేరాష్ట్రస్థాయిపోటీలలో పాల్గొంటారన్నారు. తదుపరి ఎంపిక అయిన క్రీడాకారులకు శిక్షణా శిబిరము నిర్వహించబడును అన్నారు.

చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని ఎర్రగుంట్ల మేజర్ పంచాయతీ పొలిమేర పరిధిలో సురేష్ అనే వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు పేర్కొన్నారు వనికం దీన్నే యర్రగుంట్ల గ్రామ రహదారి సమీపంలో చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. వనికం దీన్నే గ్రామానికి చెందిన సురేష్ అను వ్యక్తిగా గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృతుడికి కుటుంబ సమస్యలు ఉండి మానసికంగా తట్టుకోలేక మద్యం సేవిస్తూ ఉండే వాడని, ఇటీవల తన తండ్రి మరణించడంతో మరింత మానసిక ఒత్తిడి కి గురై మృతి చెంది ఉంటాదని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.మృతుడికి భార్య ఇద్దరు సంతానం ఉండగా వేరు వేరు గా ఎవరి గ్రామాల్లో వారు జీవిస్తున్నారని వనికందిన్నే గ్రామస్తులు పేర్కొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీలకు సముచితస్థానం

విశాలాంధ్ర - నందికొట్కూరు : వైసిపి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీ వర్గాల ప్రజలకు సముచిత స్థానం లభించడం ఆనందకర విషయమని సిద్ధార్థరెడ్డి ముఖ్య అనుచరులు నందికొట్కూరు వైసిపి నాయకులు ఆర్టీసీ బాబు అన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్య మంత్రి ఆశీస్సులతో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సహకారంతో నందికొట్కూరు పట్టణానికి ప్రభుత్వ ఖాజీలుగా నియమింపబడిన ఇబ్రహీం మౌలానా, జలాల్ మౌలానాలకు ఆర్టీసీ బాబు, మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో వారిని సన్మానించడం జరిగింది. మైనార్టీ పెద్దలు మాట్లాడుతూ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ప్రభుత్వ ఖాజీలుగా నియమించడంలో పట్టణంలో అందర్నీ సమన్వయం చేసి ఏకగ్రీవంగా ముగ్గురిని ప్రభుత్వ ఖాజీలుగా నియమించడంలో ఎంతో కృషి చేశారన్నారు. అటువంటి నాయకుడు మనకు తోడుగా ఉండటం మన అదృష్టమన్నారు. మైనార్టీ ప్రజల కోసం సేవలందిస్తున్నటువంటి సిద్ధార్థ అన్నకు ఆయన అనుచర వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.ఖాజీలుగా నియమింపబడిన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మైనార్టీ ప్రజల సంక్షేమం కోసం అభ్యున్నతి కోసం తోడ్పడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయబ్, హమీద్మియ, చాంద్ భాషా, శాలు భాష, అబూబకర్, మన్సూర్ భాష, జబ్బార్, ముస్లిం మైనార్టీ యూత్, ప్రజలు పాల్గొన్నారు.

కన్నుల పండువగా లక్ష దీపోత్సవం పుష్కార్ని హారతి

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రంగా శక్తిపీఠంగా విరాజిల్లు తున్న శ్రీశైల మహా క్షేత్రంలో కార్తీక పౌర్ణమి మరియు కార్తీక2వ సోమవారని పురస్కరించుకొని ప్రపంచ నలుమూలల నుండి అధికసంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకొని పవిత్ర పాతాళ గంగలో పుణ్య స్థానాల ఆచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కలు తీర్చుకున్నారు. కార్తీక పౌర్ణమి ఘడియలు సోమవారం మధ్యాహ్నం నుండి రావడంతో సాయంత్రం కృష్ణవేణి నది తల్లికి మరియు కృష్ణవేణి మాతకి చీర సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు తరువాత ఆలయ ముందు భాగంలోని గంగాధర మండపం వద్ద జ్వాలాతోరణోత్సవాన్ని ఆగమ శాస్త్రానుసారంగా అర్చక స్వాములు నిర్వహించారు. తరువాత ఆలయ దక్షిణ భాగంలో గల పుష్కరిణి వద్ద లక్ష దీపాలను వెలిగించి లక్ష దీపోత్సవం మరియు దశ హారతులను ఇచ్చి పుష్కరణీ హారతి కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు పౌర్ణమినీ పురస్కరించుకొని ఈ కార్యక్రమాలన్నీ కూడా ఎంతో భక్తి శ్రద్ధలతో ఆలయ సాంప్రదాయాలను అనుసరిస్తూ భక్తులకు ఎక్కడ కూడా ఇబ్బంది కలుగునుండేలాగా ముందు చర్యలు తీసుకుంటూ ఈ కార్యక్రమాలన్నిటిని కూడా విజయవంతంగా దేవస్థాన అధికారులు పూర్తి చేశారు. ఈ విశేష కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రెడ్డి వారి చక్రపాణి రెడ్డి ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ అధికారులు అర్చకులు వేద పండితులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సొంత నిధులతో ఆయ కట్టు రోడ్డు ఏర్పాటు..!

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : నంద్యాల మండలంలోని చాబోలు గ్రామం నుండి కానాల గ్రామం వరకు పొలాలలోనున్న ఆయకట్టురోడ్డును తన సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్నట్లు కాంట్రాక్టర్ మాండ్ల.గుర్రప్ప పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత రెండు సంవత్సరముల నుండి రహదారి లేక చాబోలు, కానాల గ్రామాలకు చెందిన రైతులు, వ్యవసాయ కూలీలు మరియు పనులు నిమిత్తం పొలాలకు వెళ్లేవారు ఇబ్బందులు పడే వారన్నారు.కాగా ఇటీవల కురిసిన వర్షాల వల్ల రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో నడవడానికి కూడా కష్టంగా ఉండేదన్నారు. అందువల్ల ఇరు గ్రామాలకు చెందిన రైతులు కాంట్రాక్టర్ గుర్రప్పను కలిసి సమస్యను తెలియజేయడం వల్ల వెంటనే స్పందించి ఆయన తన సొంత నిధులతో రహదారిని ఏర్పాటు చేసి రైతులకు సహకరిస్తానని పనులు రెండు మూడు రోజుల్లో పూర్తయితాయని ఆయన తెలిపారు.

కురుకుందలో ఫ్యామిలీ ఫిజియన్ సేవలు

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: కొట్టాల చెరువు పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ నాయక్‌వారి ఆధ్వర్యంలో కురుకుంద గ్రామంలో ఫ్యామిలీ ఫిజియన్ సేవలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ గ్రామంలో ప్రజలు 5002, గృహా లు 1436, బిపి మగవారు 236మంది ఆడవారు 218 షుగర్ మగవారు 312 ఆడవారు 301 మలేరియా కేసులు లేవు డెంగ్యూ కేసులు లేవు టీ బి కేసులు 3, థైరా యిడ్ కేసులు 18, గర్భవతులు 12 మంది, బాలింతలు 11మంది, బెడ్ రీడన్ కేసులు 6, శ్యాం మేం కేసులు 3, కంటి లోపం పూర్తిగా గలవారు 3, బోదకాలు 21, లెప్రసీ కేసులు 1, క్యాన్సర్ కి కేసులు లేవు, బ్లడ్ క్యాన్సర్ కేసులు 1వీటితోపాటు జనరల్ కేసులను కూడా పరీక్షించడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి పెద్ద మస్తానయ్య, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్, సౌజన్య రాణి సీనియర్ ల్యాబ్ సూపర్వైజర్, కరుణాకర్ ల్యాబ్ టెక్నీషియన్, మల్లికా బాయ్ సి హెచ్ ఓ లక్ష్మీ, ఆరోగ్య కార్యకర్త లింగన్న, ఆరోగ్య కార్యకర్త జి రవికుమార్ డిఇఓ, రఫిక్ పైలెట్, ఆశాలు లింగమ్మ, రమీజా, గౌసియా, పర్వీన్‌లు పాల్గొన్నారు.

రైతులు నట్టేట మునిగిన నకిలీలపై చర్యలేవి ?

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : ఇటీవల కాలంలో జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షాల వల్ల వివిధ రకాల పంటలు వేసి తీవ్రంగా నష్టపోయి రైతులునట్టేట మునిగిన ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టకపోవడం నకిలీ విత్తనాలు విక్రయించేవారు రైతులకు మాయ మాటలు చెప్పి నకిలీ విత్తనాలు అంటగట్టిన నకిలీ విత్తనాల వ్యాపారస్తులపై వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోక పోవడం చాలా విడ్డూరం ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రతి ఏడాది అతివృష్టి అనావృష్టి వల్ల రైతులు ఇబ్బందులు పడుతూ పంటలు వేస్తున్నారు. ముఖ్యంగా పంటలు పండించడానికి రైతులు లక్షల్లో అప్పులు చేసి పంటలు వేస్తున్నారు.కానీ ప్రతి ఏడాది పంట చేతికి రాకపోక తెచ్చిన అప్పుల్లో వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి దాపురించింది.. ప్రభుత్వ యంత్రాంగం మాత్రం రైతులు దేశానికి వెన్నెముక లాంటి వారని అందువల్ల రైతాంగం అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని ముఖ్య మంత్రి, మంత్రులు పత్రికా ప్రకటనల్లో గొప్పలు చెప్పుకోవడం అలవాటైందని విమర్శలున్నాయి.గత పది రోజుల క్రితం సిపిఐపార్టీ ఆధ్వర్యంలో వర్షాల వల్ల పంటలు వేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని అలాగే నకిలీ విత్తనాలు విక్రయించి వ్యాపారం చేసుకునే వారిపై చర్యలు తీసుకుని కేసు నమోదు చేయాలని పార్టీ ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళన చేపట్టి, వినతిపత్రాలు సమర్పించి చివరకు అసిస్టెంట్ డైరెక్టర్ వ్యవసాయ కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది.కాగా జెడి కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మరియు ప్రజాసంఘాల నాయకులతో మాట్లాడు తూ నకిలీ విత్తనాలు విక్రయించే కంపెనీలపై విచారణ జరిపి తప్పనిసరిగా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని బహిరంగంగా ఆయన హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆరోపణలు ఉన్నాయని అందువల్ల సిపిఐ పార్టీగా అధికారులను ప్రశ్నిస్తున్నారు.

రాష్ట్రంలో అభివృద్ధే లక్ష్యంగా పాలన

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్రంలో అభివృద్ధే లక్ష్యంగా పాలన కొనసాగుతున్నదని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఎస్.లింగం దిన్నె గ్రామంలో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఇరిగెల విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు ప్రభుత్వం ద్వారా ఇప్పటివరకు అందిన సంక్షేమ పథకాల గురించి వివరించారు.సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తేవాలని కోరారు. గ్రామస్తులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నియోజవర్గంలో సంక్షేమ పథకాల వర్తింపులో కులం మతం వర్గం రాజకీయ పార్టీలు చూడకుండా కేవలం అర్హత ప్రామాణికంగా తీసుకొని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుబ్బారెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు ఇరిగెల రామచంద్రారెడ్డి, ఇరిగెల ప్రతాప్ రెడ్డి, ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, గంగుల రామిరెడ్డి, శివ నాగిరెడ్డి, అంజితో పాటు వైకాపా అభిమానులు, ఇరిగెల యువసేన పాల్గొన్నారు.

20వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని వార్డు పరిధిలో పలు సమస్యలపై పర్యటన చేసినట్లు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏరషీద్ తెలిపారు.సోమవారం మున్సిపాలిటీ అభివృద్ధి పనుల కోసం 14వ ఆర్థిక సంఘం నిధులతో 20వ వార్డు పరిధిలో రూ.9.50లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించడం జరిగింది. మాట్లాడుతూ శ్రీశైలం నియోజక వర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా చొరవతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుంద ని కొనియాడారు. పట్టణంలో నెలకొన్న సమస్యలపై వార్డు కౌన్సిలర్లు ప్రజలు తమ దృష్టికి తెచ్చే ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులతో వేగవంతంగా పనులు చేపించే విధంగా ముందుంటా మని తెలియజేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పనులు చేపట్టేందుకు మున్సిపల్ కౌన్సిల్ బృందం ముందుంటుందని చెప్పారు. ఎన్నో సంవత్సరాల నుంచి వార్డుల్లో అభివృద్ధికి నోచుకోని వాటిపై దృష్టి సారించి ప్రజలకు సుఖాంతమైన సిసి రోడ్లు వేయడం జరుగుతుందని వివరించారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే మున్సిపల్ అధికారులతో కలిసి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని చెప్పారు. పట్టణ సమస్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తూనే ఉంటామని తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను కౌన్సిల్ తీర్మానంలో ఆమోదం తెలిపి అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని వివరించారు.20వ వార్డు కౌన్సిలర్ రంగస్వామి, మున్సిపల్ ఏఈ వీరేష్, వర్క్ ఇన్స్పెక్టర్ మురహరి రాజేష్, కాంట్రాక్టర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత అధ్యాపకులు మృతి

విశాలాంధ్ర-చాగలమర్రి : పట్టణంలోని వాసవీ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకులుగా విధులు నిర్వహించి విశ్రాంతి పొందిన జే.శ్రీనివాసులు (62) గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు శ్రీనివాసులు ఒక్కసారిగా గుండెపోటుకు గురయ్యారని వివరించారు. ఆయన మృతికి చాగలమర్రిలోని పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేశారు. వాసవీ జూనియర్, డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు సంతాపం తెలిపి, కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు.

నాణ్యత పరిమాణాలతో నిర్మాణాలు చేపట్టాలి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : నాడు నేడు పథకం కింద పాఠశాలలో చేపట్టే నిర్మాణ పనులు నాణ్యత పరిమాణాలు పాటించేలా చూడవలసిన బాధ్యత ఇంజనీరింగ్ అసిస్టెంట్లపై ఉందని ఎంఈఓ రఘురామిరెడ్డి, ఎంపీడీవో ఉమామహేశ్వర రావులు సూచించారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ప్రధానోపాధ్యాయులు, వెలుగు సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.నాడు నేడు కింద ఎంఐకైన పాఠశాలల్లో యుద్ధ పాతిపదిగిన పనులు ప్రారంభించాలని కోరారు.

చిత్రలేఖన పోటీలలో నందికొట్కూరు నివాసికి అవార్డు

విశాలాంధ్ర-నందికొట్కూరు : విశాఖపట్నం అనకాపల్లి జిల్లా చోడవరం లోని ప్రేమ సమాజ ఆవరణంలో ఆదివారం చిత్రకళ నిలయం ఐదవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలలో నందికొట్కూరుకు చెందిన ప్రముఖ చిత్రకారుడు దేశెట్టి శ్రీనివాసులకు ది గ్రేట్ ఆర్టిస్ట్ అవార్డు మెమెంటు సర్టిఫికెట్ దుశ్శాలతో సన్మానించడం జరిగిందని సోమవారం ఆయన విలేకరులకు తెలిపారు. అదేవిధంగా శ్రీను ఆర్ట్స్ అకాడమీ చిన్నారులకు బంగారు పతకాలు లభించాయన్నారు. ఈ బహుమతులను ఎమ్మెల్యే కామ, ప్రభుత్వ చీఫ్ విప్ ధర్మ శ్రీ, అనకాపల్లి ఎంపీ బీసెట్టి వెంకట సత్యవతి, ఫారెస్ట్ రేంజర్ రామ్ నరేష్, సీనియర్ చిత్రకారులు శర్మ అవార్డులను అందజేయడం జరిగింది అన్నారు

సిసి రోడ్లు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణ శివారు ప్రాంతమైన నందమూరి నగర్ లోని జండా మాన్ ఎదురుగా శివాలయం వెనుక భాగాన ఉన్న అన్ని రహదారులలో సీసీ రోడ్లు వేయాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసాకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లా డుతూ నందమూరినగర్ ఏర్పడి 40 సంవత్సరములు కావస్తున్నా ఎంత మంది కౌన్సిలర్లు, కమిషనర్లు, ఎమ్మెల్యే మంత్రులు వచ్చినా ఈ ప్రాంతం అభివృద్ధి చెందలేదని, ఇప్పటికీ మారుమూల కొండ ప్రాంతాల్లో నివసించే విధంగా బురద రోడ్లలో పాములతో, తేళ్లతో విషపురుగులతో జీవిస్తున్నారని, సిపిఐ ఆధ్వర్యంలో ఇక్కడి ప్రజలు పడుతున్న కష్టాలను మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకుపోగా ఆమె స్పందిస్తూ అక్కడ పనులు మొదలయ్యాయని, కాంట్రాక్టర్ ఎందుకు మీ ప్రాంతంలో పనులు మొదలు పెట్టలేదని ఫోన్ ద్వారా కాంట్రాక్టర్ ను అడగగా మూడు రోజులలో పనులు మొదలు పెడతామని చైర్మన్ కు చెప్పడం జరిగిందని,ఆ విషయం మాకు చెప్పి మూడు రోజులలో పని మొదలు పెడతారని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రత్నమ్మ తాహిలేన్, సూరాజన్ లక్ష్మీబాయి శంకరమ్మ భాయ్ ప్రమీల భాయ్ బాలునాయక్, బహదూర్ దేవ నాయక్,గర్జ మహిలి,తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : మండలంలోని తోళ్లమడుగు గ్రామ సచివాలయం నందు ఆయా శాఖ అధికారులు, సర్పంచులు. వాలంటీర్లతో ఎంపీడీవో సుబ్బరాజు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 8, 9వ తేదీలలో తోళ్లమడుగు, ఉమ్మాయిపల్లి తండా, అబ్దులాపురం గ్రామ పంచాయతీలలో నిర్వహించే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పాల్గొననున్నారు.ప్రభుత్వ అమలు చేస్తున్నా పథకాలు, అభివృద్ధి,లబ్ధిదారుల ఆయా శాఖల సమగ్ర వివరాలను సిద్ధం చేసుకోవాలని ఆయా సచివాలయాల అధికారులకు, సిబ్బందికి, వాలంటీర్లకు సూచించారు. సమావేశంలో తోళ్లమడుగు, అబ్దుల్లాపురం,ఉమ్మాయి పల్లి తాండ, సర్పంచులు రాజారెడ్డి, ఎస్వి నారాయణరెడ్డి,జయనాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఈవో ఆర్‌డి తాహెర్ హుస్సేన్, అదనపు కార్యక్రమ అధికారి గంగన్న, పంచాయతీ కార్యదర్శులు భాస్కరరావు, ఉదయ్‌కుమార్, పాల్గొన్నారు.

కార్తీక వన భోజనాలు

విశాలాంధ్ర-అవుకు : కార్తీకమాసం అనగానే మనకు గుర్తుకు వచ్చేది వన భోజనాలు. ఎందుకంటే పిల్లలు పెద్దలు ఉల్లాసంగా గడిపే రోజు కాబట్టి. వన భోజనాలకు పురాణాలలో ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఉసిరిక చెట్టు కింద శివకేశవుల చిత్రపటాలను ఉంచి పూజలు చేసి భోజనం చేయడం వలన ఎంతో పుణ్యం లభిస్తుందని పురాణాల్లో చెప్పబడుతుంది. అవుకు పట్టణానికి చెందిన చాకలి వెంకటేశ్వర్లు దంపతులు కార్తీక మాస రెండవ సోమవారం పౌర్ణమి సందర్భంగా ఉసిరిక చెట్టు కింద కార్తిక వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అవుకు పట్టణానికి సమీపంలోని ఎస్సార్ బీసీ వద్ద తోటలో ఉన్న ఉసిరిక చెట్టు వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం 250 మందికి కార్తీక వన భోజనాలను ఏర్పాటు చేశారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, మంగళవారం 08, నవంబర్ 2022

విశాలాంధ్ర ఆధ్వర్యంలో రామచంద్రయ్యకు సన్మానం

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : కర్నూలు జిల్లా పత్తికొండకు చెందిన సిపిఐ సీనియర్ నేత రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికై తొలిసారి కర్నూల్ లోని సిపిఐ జిల్లా కార్యాలయానికి వచ్చిన పి.రామచంద్రయ్యను సోమవారం విశాలాంధ్ర ఎడిషన్ మేనేజర్ నాగరాజు, జిల్లా బ్యూరో రిపోర్టర్ శ్రీనివాసులు గౌడ్‌ల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.విశాలాంధ్ర ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు, ఆయనకు అభినందనలు తెలిపి మరెన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని పలువురు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఎడిషన్ ఇంచార్జి ఎం నాగరాజు, అకౌంటెంట్ రమేష్,విలేకరులు రఘురామయ్య, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

మల్లయ్య పై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - కౌతాళం రూరల్ : అసైన్డ్ భూమిని ప్లాట్లుగా చేసి విక్రయించిన చాకలి మల్లయ్య పై చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ శిల్పారెడ్డి సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌ను కోరారు. సోమవారం ఉదయం సబ్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.గ్రామానికి చెందిన చాకలి మల్లయ్యకు ప్రభుత్వం సాగు చేసుకోవ దానికి వ్యవసాయ కలకలెక్టర్ 86/2 సర్వే నంబర్లు 1.20 భూమిని మంజూరు చేయడం జరిగిందన్నారు.చాకలి మల్లయ్య భూమిని సాగు చేసుకోకుండా ఇంటి స్థలాలుగా గ్రామానికి చెందిన బలహీన వర్గాలకు విక్రయించడం జరిగిందన్నారు. వ్యవసాయ భూమిని ఇంటి స్థలాలుగా మార్చి విక్రయించడం చట్టా రీత్యా విరుద్ధమని అన్నారు. అందుకోసం చాకలి మల్లయ్య పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

స్పందన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : సమస్యలపై ప్రజలు ఇచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ ఏ.భార్గవ్ తేజ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక మున్సిపల్ సమావేశ భవనంలో నిర్వహించిన స్పందనలో ప్రజల నుంచి కమిషనర్ అర్జీలను స్వీకరించారు. వందిపాడుకు చెందిన మాదిగ ఈశ్వరమ్మ తమ ఇంటి కాంపౌండ్ స్థలములో కాలువ వేశారని,ఇది సరిచేయాలని, గీతానగర్‌కు చెంది మంగలి లక్ష్మన్న తమ వీధి డ్రైనేజికి మరమ్మతులు చేయాలని, మాధవి నగర్ చెందిన సిఎండి ఇలియాస్ తన స్థలమునందు వేసిన ఫెన్సింగ్ను తొలగించాలని, ట్రైపిస్ట్ కాలనీకి చెందిన పరమేశ్వర రావు తమ వీధిలో కరెంటు పోల్ కు విద్యుత్ దీపాలు వేయాలని, ఇంకా పలు కాలనీల్లో డ్రైనేజీ పూడిక తీత పనులు,డ్రైనేజీ మరమ్మతులు చేయాలని కమిషనర్‌కు ప్రజలు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ పివి రామలింగేశ్వర రావు,డిప్యూటీ కమిషనర్ ఎస్ వి రమాదేవి, ఎస్ఈ శ్రీ శేషసాయి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, సానిటరీ సూపర్వైజర్ నాగరాజు, మేనేజర్ చిన్న రాముడులు పాల్గొన్నారు.

అక్టోబరు విప్లవం ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : అక్టోబరు విప్లవం ఉద్యమ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు పీ.రామచంద్రయ్య పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. సోమవారం సీఆర్ భవన్‌లో రష్యా అక్టోబరు విప్లవం 105 వార్షికోత్సవం నిర్వహించా రు. ఈకార్యక్రమానికి సీపీఐ నగర సహాయ కార్యదర్శి సీ మహేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామచంద్రయ్య మాట్లాడుతూ రష్యా స్వాతంత్ర్యం పోరాటంలో లెనిన్‌పాత్ర చిరస్మణీయమన్నారు. నాడు జార్ చక్రవర్తుల అరాచకాలను వ్యతిరేఖంగా పోరాటం చేసి అధికారం నుండి దించి వేయడం జరిగిందన్నారు. రష్యాలో సోషలిస్టు స్థాపన చేయడం జరిగిందన్నారు. నాడు అనేక దేశాలు సోషలిస్టు వైపు అడుగులు వేశాయన్నారు. ప్రపంచాన్ని కుదిపివేసిన ఆ 10రోజులు అనే పుస్తకంలో ప్రతి ఒక్కరు చదవా లన్నారు. రష్యా అక్టోబరు విప్లవం బారతదేశ స్వాతంత్ర్యో ద్యమానికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రదాని జవహర్‌లాల్ నెహ్రూ కూడా సోషలిస్టు సమాజం అవసరమని తెలిపారన్నారు.. నేడు దేశంలో బీజేపీ ప్రభుత్వం కులాల, మద్య మతాల మద్య చిచ్చుపెట్టి పార్టీ బలోపేతానికి కుట్రలు చేస్తుందన్నారు. లౌకిక దేశమైన ఈ దేశంలో మతతత్వాన్ని రెచ్చకొట్టె పనులు చేయడం దారుణమన్నారు. మోడీ ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తుందని విమర్శించారు. దేశంలో బీజేపీకి వ్యతిరేఖంగా పోరాటం చేసే పార్టీ ఒక్క కమ్యూనిస్టుపార్టీ మాత్రమే అన్నారు. దేశవ్యాప్తంగా నేడు మార్పులు జరుగుతున్నాయని ఇందుకు కారణంగా సీపీఐ జాతీయ మహాసభల సందర్భంగా విజయవాడలో జరిగిన భారీ ప్రదర్శనలో అంచనాలకు అందనంత మంది తరలిరావడమే అన్నారు.మునుగోడులో టీఆర్ఎస్ విజయం వెనుక వామపక్షపార్టీల బలమే కారణమన్నారు. బీజేపీ ఓడించడమే లక్ష్యంగా కమ్యూనిస్టులు పనిచేయడం జరిగిందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య మాట్లాడుతూ రష్యాలో జార్ చక్రవర్తుల నిరంకుశ విధానాలకు వ్యతిరేఖంగా నాడు రష్యాలో లెనిన్ నాయకత్వంలో పోరాటం చేసి విజయం సాధించడం జరిగిందన్నారు. 1917అక్టోబరులో జరిగిన ఈ విప్లవం 105పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఆపోరాటంను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాలన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కె. జగన్నాథం, సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం, నగర కార్యదర్శి పీ. రామకృష్ణారెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా అద్యక్షులు శ్రీనివాసులు, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి శ్రీరాములుగౌడ్, వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

ఏడు గంటలలో 12 ఎకరాలలో వేరుశనగ విత్తనం

విశాలాంధ్ర - దేవనకొండ : ఏడు గంటల్లో 12 ఎకరాలలో వేరుశెనగ విత్తనం వేసి ఔరా అనిపించాయి దేవనకొండకు చెందిన వృషబాలు. సాధారణంగా రెండు ఎకరాలు లేక మూడు ఎకరాల్లో వేరుశనగ విత్తనం వేయడం సహజం కానీ దేవనకొండకు చెందిన బోయగడ్డ హరికృష్ణ వృషబాలు ఏడు గంటలలో 14 ఎకరాల విస్తీర్ణంలో వేరుశనగ విత్తనం వృషబాలపై ప్రేమ చిన్ననాటి నుంచి మేలైన వృషభాలను పెంచుకుంటూ వ్యవసాయంలో దూసుకుపోతున్నాడు. ఈ దృశ్యాల ను చూడడానికి చుట్టూ ప్రక్కల గ్రామాల రైతులు తండోప తండాలుగా తరలివచ్చి రైతును వృషబాలను అభినందించడం జరిగింది.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర - కోసిగి : మండల పరిధిలోని తుంబిగనూరు గ్రామ సమీపాన సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటనలో సాతనూరు గ్రామానికి చెందిన జంగం సిద్ధ లింగయ్య, సిద్ధ లింగమ్మ కుమారుడైన జంగం సురేష్(26) అనే యువకుడు ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సాతనూరు గ్రామానికి చెందిన హరిజన ఈరన్నతో కలిసి మృతుడు జంగం సురేష్ ద్విచక్ర వాహనంపై తుంగభద్ర రైల్వే స్టేషన్‌కు వెళుతున్న సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలిపారు. చేపలను ఎగుమతి చేసే బొలెరో వాహనం ఎదురుగా వచ్చి ఢీకొనడంతో ఈ సంఘటన జరిగినట్లు తెలిపారు.ఇద్దరు యువకులకు రోడ్డు ప్రమాదం జరగడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతి చెందిన జంగం సురేష్ ను పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన హరిజన ఈరన్నను మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఎస్సై రాజారెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తామన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర- మద్దికెర : మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఆపద్బాంధవ సేవ సమితి ఆధ్వర్యంలో క్రీడ దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు సునీల్,కడవల రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ క్రీడా పోటీల్లో మంచి ప్రతిభ చూపించడం హర్షించదగ్గ విషయమని జిల్లా స్థాయి పోటీలకు వెళుతున్నందున విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించి ప్రోత్సహిస్తున్నామన్నారు. జిల్లాస్థాయిలో రాణించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికవ్వాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సవిత,గోవింద్ రెడ్డి,కార్తీక్,బాబు,తిప్పయ్యస్వామి,పిడి నరేంద్ర పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయండి

విశాలాంధ్ర-కౌతాళం : కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని టీఎన్ఎస్ఎఫ్ మంత్రాలయం నియోజకవర్గ ఉపాధ్యక్షులు రామచంద్ర నాయుడు డిమాండ్ చేశారు.సోమవారం ఉదయం విద్యార్థులతో కళాశాల ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు.రామచంద్ర నాయుడు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు గడిచిన పాఠ్యపుస్తకాలు పంపిణీ చెయ్యకపోవడం విచార కరమన్నారు. పుస్తకాలు లేకుండా చదువులు ఎలా కొన సాగించాలని, ఉత్తీర్ణత ఎలా సాధించాలని ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని వీడనాడి వెంటనే పాఠ్యపుస్తకాల పంపి ణీకి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీరామ్, ఆర్కె, నాగరాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

రామచంద్రయ్య ఎన్నిక పట్ల హర్షం

విశాలాంధ్ర - కృష్ణగిరి : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికైన పి.రామచంద్రయ్య ఎన్నిక పట్ల కృష్ణగిరి మండల సీపీఐ మండల సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల సహాయ కార్యదర్శి జె. రవి మోహన్, చిన్న రంగన్న, వెంకట్ రాముడు, మాదులు,స్తోత్రం ఎర్రగుడి నాయకులు పరమేశ్వర్ రెడ్డి, కత్తి సుంకన్న, రామాంజనేయులు, మాట్లాడుతూ కామ్రేడ్ రామచంద్రయ్య చదువుల రామయ్య నాయకత్వంలో యువజన సంఘంలో పనిచేశారన్నారు. యువజన హక్కులకై అనేక పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించారన్నారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో ప్రత్యర్థుల చేతుల్లో కమ్యూనిస్టు కార్యకర్తలను,నాయకులను కోల్పోయినప్పటికీ మనోధైర్యంతో ముందుకు వెళ్లి సిపిఐ పార్టీని నడిపించిన గొప్ప వ్యక్తి అన్నారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేస్తున్న రామచంద్రయ్య ను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు.

ప్రజల మేధస్సు కోసమే గ్రంథాలయాలు

విశాలాంధ్ర - చిప్పగిరి : గ్రామీణ ప్రాంతాలలోని ప్రజల మేధస్సు పెంచేందుకు గ్రంథాలయ అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని గ్రంథాలయ చైర్మన్ సుభాష్ చంద్ర, ఆలూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ నారాయణస్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన చిప్పగిరి లోని గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు అధ్యక్షతనలో నూతల గ్రంథాలయ నిర్మాణం కొరకు భూమి పూజ కార్యక్రమానికి గ్రంథాలయ చైర్మన్ సుభాష్ చంద్ర, ఆలూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ నారాయణస్వామి చేతుల మీదుగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మీనారాయణ, మండల ఎంపీపీ హేమలత భర్త మారయ్య,మండల వైసీపీ కన్వీనర్ నారాయణ, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం, వైసిపి నాయకులు ధర్మేంద్ర, శేఖన్న, పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పత్తికొండ : పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి జన్మదిన వేడుకలు సోమవారం వైకాపా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యకర్తలు అంబేద్కర్ సర్కిల్ కూడలి నుండి పట్టణ పురవీధుల గుండా బాణసంచా పేలుస్తూ వైకాపా కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైసిపి నాయకులు కార్యకర్తలు నడుమ ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు పుష్పగుచ్చాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపల్ కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలి

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : కరోనా ఫస్ట్ వే సెకండ్ వేలో సమయంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు మరణించిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు మున్సిపల్ లో ఉద్యోగం కల్పించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటీయూసీ తాలూకా గౌరవాధ్యక్షుడు సత్తన్న, తాలూకా కార్యదర్శి బాలరాజు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మొన్న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలోకి కొత్తవారిని తీసుకోవాలని ప్రతిపాదించడం జరిగిందని, అలాంటప్పుడు వమరణించిన కుటుంబ సభ్యులను వీధిలోకి తీసుకున్న తర్వాత, కొత్తవారిని తీసుకోవాలని లేని పక్షంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

చేనేత హస్తకళ ఎగ్జిబిషన్ అండ్ సేల్ ప్రారంభం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : శ్రీ కళాజ్యోతి హ్యాండీక్రాఫ్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం విద్యా మందిర్ లో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ ఎగ్జిబిషన్ అండ్ షేల్ ను వైసిపి మహిళా నాయకురాలు ఎస్వీ విజయ మనోహరి ప్రారంభించారు. మీడియాతో మాట్లాడుతూ చేనేత వస్త్రాలు డ్రెస్ మెటీరియల్స్, బెడ్ షీట్స్ ,హస్తకళ వస్తువులు వన్ గ్రామ్ గోల్డ్ నాణ్యమైన వస్తువులు సరసమైన ధరలకు ప్రజలకు అందుబాటులో ఉంటాయని, వాటిని కొనుగోలు చేసి చేనేత, హస్తకళ కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీ కళాజ్యోతి అండ్ క్రాఫ్ట్ వెల్ఫేర్ సొసైటీ దుర్వాహకులు వెంకయ్య వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణ ఏఐఎస్ఎఫ్ ధ్యేయం

విశాలాంధ్ర - కోడుమూరు : ప్రభుత్వ, ప్రయివేటు విద్యా రంగాలలో సమస్యల పరిష్కారానికి అహర్నిశలు విద్యా రంగం పరిరక్షణ ధ్యేయంగా కృషి చేస్తూ విద్యార్థులకు అండగా నిలబడి పోరాటాలు చేసేది ఏఐఎస్ఎఫ్ మాత్ర మేనని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి రంగస్వామి అన్నారు. ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం సందర్భంగా సోమవారం పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) సభ్యత్వం నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సిద్దు, ఉదయ్, మహబూబ్ బాషా, రవి, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర-కౌతాళం రూరల్ : మండల పరిధిలోని బాపురం- దమ్ముల దీన్నే గ్రామాల మధ్య ఉన్న వంకపై వంతెన నిర్మించి సమస్యను పరిష్కరించాలని బాపురం గ్రామ వైసీపీ నాయకులు జైపాల్ సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ను కోరారు. సోమవారం ఉదయం సబ్ కలెక్టర్ ను కలుసుకొని సమస్యను వివరించారు. ఈ వంతెన గుండా దమ్ముల దీన్నే, అగసల దీన్ని, లింగాలదిన్నె, కా త్రికి గ్రామాల ప్రజలు ప్రయాణం చేస్తూ మండల కేంద్రానికి చేరుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు కళాశాలకు రావాలన్న వంతెన పై ప్రయాణం చేయాల్సి ఉందన్నారు. అందుకోసం వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై చర్యలు తీసుకొని రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య అన్నారు. సోమవారం కల్లూరు మండలం లోని వర్ల గ్రామంలో సీపీఐ ,ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సచివాలయం దగ్గర ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఈ సంవత్సరం కల్తీ విత్తనాల అమ్మకం జోరుగా సాగిందని,ఇది అధికార పార్టీ వారు, వ్యవసాయ అధికారులు కలిసిచేశారని అన్నారు. కల్లూరు,కర్నూలు మండలాలలో 5 ఎకరాలలో ఈ కల్తీ విత్తనాల వల్ల నష్టపోయారని అన్నారు. కిలాడి, అంకుర్, సిద్ధ, నవీనలక్,లయన్,శ్రీ భాగ్య ఈ విధంగా ఒక వర్ల గ్రామంలోనే 30 రకాల విత్తన కంపెనీలు రైతులను మోసగించారని అన్నారు. ఒక ఎకరా పత్తి పంటకు 60 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టారు.పత్తి చెట్లు బాగా పెరిగాయి కానీ పంట రాలేదు.చెట్టుకు 60 కాయల వరకు ఉండాలి. ఒక్క కాయ కూడా లేదు. రైతులు తీవ్రంగా నష్టపోయారు.జిల్లాలో అధికార పార్టీకి చెందిన విత్తన కంపెనీ యజమాని ఈ అమ్మకాలు కొనసాగించారని అన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగ న్నాథం మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల పంటలు దెబ్బతిని పంట పొలాలలోని కుళ్ళి పోయాయి.ఉల్లి, మిరప పంటలు చేతికి రాలేదు. కావున ఖరీఫ్‌లో తీసుకున్న పంట రుణాలు మాఫీ చేయాలి. పంటల బీమా పథకం పూర్తి స్థాయిలో వర్తింపజేయాలని అన్నారు. నకిలి విత్తనాలవల్ల నష్టపోయిన వారికి ఎకరాకు 50వేల రూపాయలు నష్టపరి హారం ఇవ్వా లని,అధిక వర్షాల వల్ల నష్టపోయిన వారికి నష్టపరి హారం చెల్లించాలని అన్నారు.కేంద్ర పరిశోధన బృందం వచ్చి పరిశీలన చేయాలి.పత్తి ధర పతనం కాకుండా క్వింటాలుకు 10 వేలరూపాయల ధర నిలకడగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీటీసీ మెంబర్ మేకల శేషన్న, రైతు సంఘం నాయకులు శ్రీరాములు, సుదర్శన్, స్టాలిన్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలని పలు సచివాలయాల వద్ద ఆందోళన : అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూచిన్నటేకూరు, పెద్దటేకూరు, దిన్నెదేవంపాడు, లక్ష్మీపురం సచివాల యాల వద్దసీపీఐ, రైతుసంఘాల నాయకులుపీ రామకృష్ణారెడ్డి, బి.వెంకటేష్,మహేష్, చంద్రశేఖర్, పుల్లన్న, శ్రీనివాస రావుల ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందచేశారు.

ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి : బి. గిడ్డయ్య

అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేర కు సోమవారం జిల్లాలో 106సచివాలయాల వద్ద ఆందోళన చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులకునష్టపరిహారం చెల్లించి ఆదుకోక పోతే దశల వారిగా ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

విశాలాంధ్ర-కోడుమూరు : నకిలీ విత్తనాలను అరికట్టి పంట నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవా లని సిపిఐ మండల కార్యదర్శి బి రాజు తెలిపారు. సోమవారంమండలంలోని వర్కూరు గ్రామ సచివాల యం వద్ద సిపిఐ,ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. సిపిఐ సీనియర్ నాయకులు బి. మునిస్వామి,వర్కూరు గ్రామ శాఖ నాయకులు గుర్రపు బండి రంగన్న, ఇమ్మాని యేల్,దాసు, ఏసన్నతదితరరైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వెల్దుర్తి : నకిలీ విత్తనాలను అరికట్టి రైతులకు పంట నష్టపరిహారం అందించాలని సిపిఐ ఆధ్వర్యంలో అల్లగుండు. రత్నపల్లి.వెల్దుర్తి గ్రామ శాఖ సచివాలయం దగ్గర ధర్నా వినతిపత్రం కార్యక్రమం చేపట్టారు. వెల్దుర్తి సిపిఐ మండల కార్యదర్శి టి.కృష్ణ మాట్లాడుతూ నష్టపరిహారం అందించడంలో అధికారులు విఫలమయ్యారని తక్షణమే రైతుల పంటలను పరిశీలించి రైతాంగాన్ని ఆదుకోవా లని వారు కోరారు. రైతు సంఘం నాయకులు మాధవ్ కృష్ణ బాలరాజు సిపిఐ గ్రామ శాఖకార్యదర్శులు వెంకటేశ్వ ర్లు ఎల్లప్ప శ్రీరాములు చిలిపి కృష్ణ చంటి రైతులు సరస్వతి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దేవనకొండ : సీపీఐ రైతుసంఘం జిల్లా సమితి పిలుపు మేరకు నష్టపోయిన రైతులను ఆదుకో వాలని దేవనకొండ, వెలమకూరు గ్రామ సచివాల యాల ఎదుట సోమవారం సీపీఐ రైతుసంఘం ఆధ్వ ర్యంలో ఆందోళన కార్యక్రమం రైతుసంఘం మండల కార్యదర్శి శివశంకర్ అధ్యక్షతన నిర్వహిం చడం జరిగింది.పాల్గొన్న రైతుసంఘం జిల్లా సహాయ కార్య దర్శి ఎం.జగదీష్,సీపీఐ మండల సహాయ కారదర్శి వెంకటేశ్వరరెడ్డిలు మాట్లాడుతూ నష్టపోయిన రైతుల కు ఇన్పుట్ సబ్సిడీ,పంటల బీమా పథకాలు వర్తింపజెసి వలసలు అరికట్టాలని రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఇబ్రహీం,రాజు,రవి, వెంకటేశ్వర్లు,షరీఫ్,గోవింద్,భాస్కర్,బజారి,మాభాషా,యూసుఫ్‌లు పాల్గొన్నారు.